'మధ్యాహ్న' ఏజెన్సీల వేతనాల పెంపు

- రూ. వెయ్యి నుంచి రూ.3వేలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న నిర్వాహకులు

గరిడేపల్లి : ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా గతంలో ఒక వైపు వేతనాలు లేక మరో వైపు బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్న మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీపికబురు అందించింది. మధ్యాహ్న భోజన వర్కర్లకు నెలకు రూ.3వేలు పెంచుతూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అన్నీ ప్రభుత్వ యాజమాన్యాల కింద ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలవుతుంది. ప్రభుత్వం విద్యార్థులకు సరిపడా బియ్యాన్ని ఎంపిక చేసి ఏజెన్సీలకు ఇస్తుండగా వంట చెరుకుతో పాటు కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులు ఏజెన్సీలే సమకూర్చుకొని పిల్లలకు భోజనం వడ్డిస్తున్నారు. ఇందుకు ప్రాథమిక స్థాయిలో ప్రతి


పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ వర్కర్లు

విద్యార్థికి రోజుకు రూ.5.45, ఆరో తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులకు రూ.8.17, 9వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.10.17 చొప్పున చెల్లిస్తున్నారు. బిల్లులతో పాటు వారికి గౌరవ వేతనం కింద నెలకు రూ.వెయ్యి చెల్లిస్తున్నారు.

ఉద్యమంతో స్పందన..

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్లులు, వేతనాలను పెంచాలని ఏజెన్సీ మహిళలు ఉద్యమబాట పట్టారు. అందుకు స్పందించిన సీఎం కేసీఆర్ నెలకు రూ.3వేలు పెంచుతున్నట్లు ప్రకటించారు. అయితే ఇప్పటి వరకు కూడా అందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను పాఠశాలలకు రాలేదు. దీంతో భోజన కార్మికులు పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించడంతో ఇటీవల కాలంలో వేతనాలను పెంచుతూ ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో కార్మికులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది.

స్పష్టతపై అయోమయం..

మండలంలోని ఎంపీపీఎస్‌-45, ఎంపీయూపీఎస్‌-3, జెడ్పీహెచ్‌ఎస్‌- 8 కాగా మరోకటి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఉంది. ఆయా ప్రాథశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకుంటున్నారు. మధ్యాహ్న భోజనం మహిళలకు వేతనాలు పెరగడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఉత్తర్వుల్లో స్పష్టత లేకపోవడంతో అధికారులు ఆయోమయంలో పడ్డారు. ఎప్పటి నుంచి ఇవ్వాలనే విషయాన్ని స్పష్టంగా ప్రకటించడం లేదు. దీంతో కొంత సందిగ్ధత నెలకొంది.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి



మధ్యాహ్న భోజనం కార్మికుల గోడును ప్రభుత్వం ఇప్పటికైనా అర్థం చేసుకుంది. పెంచిన వేతనాలను ప్రతినెలా 1వ తేదీన అందించేందుకు చర్యలు తీసుకోవాలి. అదే విధంగా పెండింగ్ బిల్లులను కూడా వెంటనే చెల్లించాలి.

– పెండెం సైదమ్మ, మధ్యాహ్న భోజన కార్మికురాలు, గరిడేపల్లి

వెంటనే అమలు చేయాలి



చాలాకాలం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నాం. నెలకు రూ.వెయ్యి మాత్రమే వేతనాలు ఇచ్చారు. ప్రభుత్వం వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసినందున దానిని తక్షణమే అమలు చేసి పెంచిన వేతనాలు చెల్లించాలి.

– చిక్కుల నాగేంద్ర, మధ్యాహ్న భోజన కార్మికురాలు, గరిడేపల్లి

ఉత్తర్వులపై స్పష్టత రాలేదు



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండుతున్న ఏజెన్సీ మహిళలకు మూడు వేల రూపాయలను పెంచుతూ విడుదల చేసిన ఉత్తర్వులపై మాకు ఎలాంటి స్పష్టత రాలేదు. ఏ నెల నుంచి ఇవ్వాలనే అంశంపై ఎలాంటి స్పష్టత రాలేదు. తదుపరి ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెరిగిన వేతనాలు చెల్లిస్తాం.

– పానుగోతు చత్రునాయక్, ఎంఈఓ, గరిడేపల్లి

నిత్య అధ్యయనశీలి సీఎం కేసీఆర్

మునగాల : నిత్య అధ్యయనశీలి సీఎం కేసీఆర్ అని, ఆయన రాష్ట్ర సాధనలో, సాధించుకున్న తెలంగాణ పునర్నిర్మాణంలో చేసిన కృషి గొప్పదని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయి గాయత్రీ విద్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులు పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ కవులు రాసిన పద్యాలు, కవితలను సామూహికంగా వారు చదివారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు పుస్తక పఠనం ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరీ గౌరిశంకర్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి కూడా నిరంతర అధ్యయనాన్ని వదలని అరుదైన సీఎంగా కేసీఆర్‌ను చూడాలన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో విద్యార్థులు ఆయన జన్మదినం సందర్భంగా పుస్తకపఠనం చేయడం స్ఫూర్తివంతమైందన్నారు. కార్యక్రమంలో కోదాడ కేఆర్‌ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, సీనియర్ జర్నలిస్ట్ గంధం బంగారు, పాఠశాల ఏఓ ఆర్.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులతో పుస్తక పఠనం చేయిస్తున్న గౌరీశంకర్

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం

కోదాడరూరల్ : మండల పరిధిలోని రామలక్ష్మీపురంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణ వేడుకను అర్చకులకు అంగరంగ వైభవంగా నిర్వహించగా గ్రామస్తులు పూజలో పీటల మీద కూర్చున్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించి పూజలు చేశారు. వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి, ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ పాముల మస్తాన్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొప్పుల సాగర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, అంజిరెడ్డి, బ్రహ్మం, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నడిగూడెం : దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వల్లాపురం శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయం వద్ద రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ అలయాన్ని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా అభివృద్ధి చేస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బానాల కవిత, అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, వల్లాపురం సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, ఆలయ ధర్మకర్త ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, అనంతగిరి మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్, పుల్లారెడ్డి, వెంకటేశ్వరరావు, ధనవంతరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

నాగమ్మ మృతి బాధాకరం

మండల పరిధిలోని కరివిరాలకు చెందిన గుమ్మడిదల నాగమ్మ(65) మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం ఆమె మృతదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట లీగల్ సెల్ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, ఎంపీటీసీ రణబోతు రమాదేవి, రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు


నడిగూడెం : సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చనుపల్లిలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో పాలారం, పాలారం తండా, చనుపల్లి గ్రామాలకు చెందిన 150మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఆహ్వానించి అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదని, కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే నాయకులే లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడఅర్బన్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను దేశప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ప్రజలు బీజేపీ గెలుపును కోరుకుంటున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో 5వ వార్డులో బూత్ కమిటీ ఇన్‌చార్జ్ పెంద్ర హరికుమార్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌లను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు దేశ ప్రజలందరికి ఉపయోగపడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక పథకాలు ప్రజలకు గోసగా మారిందని అన్నారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు పెంద్ర శ్రీను, పెంద్ర నర్సింహారావు, కార్యక్రమ కోఆర్డినేటర్ సాతులూరి హనుమంతరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు నకిరికంటి జగన్‌మోహన్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓరుగంటి పురుషోత్తం, పట్టణ ప్రధాన కార్యదర్శి దుగ్గి వెంకటేశ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కోటకొమ్ముల భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.


కోదాడఅర్బన్ : సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కోదాడరూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన అన్నారు. గురువారం మండల పరిధిలోని మంగళితండాలో నిర్వహించిన ప్రజాగోస-బీజేపీ భరోసా శక్తి కేంద్రం కార్నర్ సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ధరావత్ డాకు, కనగాల నారాయణ, యరగాని రాధాకృష్ణ, సత్యనారాయణ, పుల్లారావు, జ్ఞానేందర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


గరిడేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న వేముల శేఖర్‌రెడ్డి

గరిడేపల్లి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పానుగోడు గ్రామంలో బీజేపీ శక్తి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్ సుందరి రమేష్, సారెడ్డి సైదిరెడ్డి, మల్లికంటి శ్రీనివాస్, వీరయ్య, నగేష్, రాజు, ముసుకుల చంద్రారెడ్డి, శ్రీనివాస్, కోటయ్య తదితరులున్నారు.

మహాశివరాత్రికి సోమప్ప ఆలయం ముస్తాబు

నేరేడుచర్ల : మండలంలోని బురుగులతండా పరిధిలో గల మూసి ఒడ్డున వెలిసిన సోమప్ప దేవాలయంలో ఈనెల 17నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని కమిటీ నిర్వాహకులు ముస్తాబు చేశారు. ఈ ఉత్సవాలు 17నుంచి 21వరకు ఐదు రోజుల పాటు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్ర నలుమూల నుంచి ఉత్సవాలకు భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలం, తాగునీరు, మరుగుదొడ్లు వసతులు కల్పిస్తున్నారు.

ఆలయ ప్రత్యేకత..

శివుడి ఆరాధరూపమైన శివ లింగాలు ఈ ఆలయంలో మూడు ఉన్నాయి. అందులో ఒకటి గర్భగుడిలో ఉండగా, మరో శివలింగం గర్భగుడికి ఎదురుగా, మూడో శివలింగం ఆలయ ప్రాంగణంలో ఉంది.

మట్టి రోడ్డుతో భక్తులకు ఇక్కట్లు..

శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బురుగులతండా నుంచి సోమేశ్వర దేవాలయం వరకు కిలోమీటన్నర దూరానికి భక్తులు మట్టిరోడ్డుపైనే తమ వాహనాల్లో, నడుచుకుంటూ వెళ్తుంటారు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి గంటల కొద్ది వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా బురుగులతండా నుంచి సోమప్ప దేవాలయానికి, సోమప్ప దేవాలయం నుంచి సోమవారం గ్రామం వరకు తారు రోడ్డు వేస్తే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయాలనికి వేళ్లే అవకాశం ఉంటుంది.


బురుగులతండాలో శివరాత్రికి ముస్తాబవుతున్న సోమేశ్వర ఆలయం

క్రమబద్ధీకరణ జాబితా సిద్ధం చేయాలి : ఆర్డీఓ

హుజూర్‌నగర్ : ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన ఇళ్లలో ఉంటున్న వారి క్రమబద్ధీకరణ జాబితా సిద్ధం చేయాలని ఆర్డీఓ వెంకారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో గురువారం పట్టణంలోని టౌన్‌హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీఓ నంబర్లు 58, 59 ప్రకారం మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని గ్రామకంఠం, సీలింగ్ భూములు, దేవాదాయ, వక్ఫ్, చెరువు శిఖం, తదితర ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారిని క్రమబద్ధీకరించడానికి జాబితా రూపొందించాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు, వారిలో తిరస్కరణకు గురైన వారి నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. తుది నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఆ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం


మునగాల : కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బిందు


గరిడేపల్లి : కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ సుజాత

మునగాల : తెలంగాణలో సంపూర్ణ అంధత్వ నివారణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటివెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని ఎంపీపీ ఎలక బిందు అన్నారు. గురువారం మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ శిబిరానికి అపూర్వ స్పందన లభించిందని రేపాల పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్లా శ్రీశైలం తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు మెడికల్ అధికారి కత్తి రవళి, హెల్త్ సూపర్‌వైజర్లు ఆర్.వినోద, శ్రీనివాస్, కంటివెలుగు టీమ్ మేనేజర్ లింగం రామకృష్ణ, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ రమేష్, డీఈఓ శైలజ, సర్పంచ్ వెంపటి భీష్మారావు, ఉపసర్పంచ్ విజయలక్ష్మి, కార్యదర్శి అజయ్‌కుమార్, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

మునగాల : ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలకు సౌకర్యాలు కల్పించాలని ఎంపీపీ ఎలక బిందు సూచించారు. గురువారం ఆమె మండలంలోని కలకోవ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, ఎంపీటీసీ గన్నా భవాని, ఫీల్డు అసిస్టెంట్ నాగేశ్వరరావు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం పరిశీలన

గరిడేపల్లి : మండలంలోని రంగాపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి పరిశీలించారు. వారి వెంట ఎంపీటీసీ కడియం నళినివెంకట్‌రెడ్డి, సర్పంచ్ జోజమ్మఅర్జున్, డాక్టర్ నరేష్, తదితరులున్నారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో శివజయంతి


శివలింగం ముందు జ్యోతులు వెలిగిస్తున్న రామారావు, షరీఫ్

కోదాడఅర్బన్ : పట్టణంలోని బ్రహ్మకుమారీస్ సంస్థలో గురువారం మహా శివరాత్రి సందర్భంగా శివజయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శివలింగం ముందు పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఏటుకూరి రామారావు, మండల విద్యాధికారి ఎండీ సలీంషరీఫ్‌లు జ్యోతి వెలిగించి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవాళికి అవసరమైన ఆధ్యాత్మిక జ్ఞానం, నైతిక, సామాజిక, మానవతా విలువలు, ఆరోగ్యకరమైన విషయాలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అన్ని వర్గాల వారు తెలుసుకుని ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక బ్రహ్మకుమారీస్ సంస్థ టీచర్ అక్కయ్య ధనలక్ష్మి, బ్రహ్మకుమారీస్ పరివారం స్థానికులు పాల్గొన్నారు.

ఖాజా గరీబున్ నవాజ్ దర్గా ఉర్సు ప్రారంభం

కోదాడఅర్బన్: ఉర్సు ఉత్సవాలు హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకలని వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో గల హజరత్ ఖాజా గరీబున్ నవాజ్ దర్గా ఉర్సు ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు ఉత్సవాల్లో అన్ని పార్టీల నాయకులు గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచ్ పారా సీతయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, షేక్ మధార్, కర్రీ సుబ్బారావు, గ్రంథాలయ చైర్మన్ రహీం, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నకిరికంటి జగన్‌మోహన్ రావు, ఇంచాపాలూరి సత్యనారాయణ, ఏపూరి రాజు, దర్గా ముజావర్ ఖాజా, కమిటీ సభ్యులు బాజాన్, హమీర్, సోహెల్, రఫీ, ఖాజాబాయ్, బచ్చు, అశోక్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.


గంధం తీసుకువస్తున్న నాయకులు

సంక్షిప్తంగా..

మోటార్లకు ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించాలి

నేరేడుచర్ల : రైతులు వ్యవసాయ మోటార్లకు అమర్చిన ఆటోమెటిక్ స్టార్టర్లను వెంటనే తొలగించాలని ట్రాన్స్‌కో మండల ఏఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆటోస్టార్టర్లు వాడటంతో విద్యుత్‌తో పాటు బోర్లల్లో నీళ్లు వృథాగా పోతున్నాయని, వాటిని తొలగించి విద్యుత్‌ను ఆదా చేయాలన్నారు. విద్యుత్‌ను దుర్వినియోగం చేయడంతో మార్చి నెలలోనే భూగర్భజలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు.

హుజూర్‌నగర్ : రైతులు వ్యవసాయ మోటార్లకు ఆటోమెటిక్ స్టార్టర్లు తీసివేసి ఆన్ ఆఫ్ స్టార్టర్లు వాడుకోవాలని విద్యుత్ డీఈ వెంకటకృష్ణయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ అవసరాల కొరకు ప్రభుత్వం యూనిట్ ధర రూ.10నుంచి రూ.14లకు విద్యుత్ కొనడంతో నెలకు సరాసరి రూ.1500కోట్ల వరకు విద్యుత్ సంస్థ ఖర్చు చేయాల్సి వస్తుందని, అందువల్ల రైతులు ఆటో స్టార్టర్లు తీసివేసి మామూలు స్టార్టర్స్ వాడుకోవాలని సూచించారు.

నేటి నుంచి తొగర్రాయిలో శివరాత్రి వేడుకలు

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయిలో గల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యాదా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

నడిగూడెం : మండల కేంద్రంలోని సాయి మందిరంలో నిర్మింస్తున్న భోజనశాలకు నడిగూడెం గ్రామానికి చెందిన నకిరెకంటి కిశోర్ రమా దంపతులు గురువారం రూ.50వేలు నగదు ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవసలహాదారుడు భిక్షం, కోశాధికారి మహేష్, భోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతిరోజు సాగుకు నీటిని విడుదల చేయాలి

గరిడేపల్లి : నాగార్జునసాగర్ ఆయకట్టుకు ప్రతిరోజు నీటిని విడుదల చేయాలని సీపీఐ మండల పార్టీ కార్యదర్శి పాకల వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆరుతడి పంటలకు మాదిరిగానే వారబంధీ పద్ధతిలో నీటిని విడుదల చేయడం సరికాదన్నారు. ప్రతిరోజు నీటిని విడుదల చేయాలని కోరారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాలు

మునగాల : మండల కేంద్రంలో గల శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 5 రోజుల పాటు నిర్వహించే కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం గ్రామానికి చెందిన విశ్రాంత ఇంజనీర్ దేవనేని శ్రీనివాసరావు హనుమాన్ జెండావిష్కరణ చేయగా గ్రామసర్పంచ్ చింతకాయల ఉపేందర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, కమిటీ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అదానీ కుంభకోణాలపై కమిటీ వేయాలి

నేరేడుచర్ల : అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి సమగ్ర విచారణ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ ప్రజా సంఘాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, నాయకులు ఉపేందర్, అంజి, బాల్‌రెడ్డి ఉన్నారు.

ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌సీ కోఆర్డినేటర్ శివ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయుష్మాన్ భారత్ పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

నిరుపేదలకు వస్త్రధారణ

మునగాల : మండలంలోని తాడువాయిలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీభ్రమరాంభ మల్లికార్జున సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు గురువారం ఉచిత వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భ్రమరాంభ మల్లికార్జున స్వామి సేవాసమితి అధ్యక్షుడు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, పందిరి రాజశేఖర్, ప్రముఖ సామాజిక ఉద్యమకారులు డా.వేమూరి సత్యనారాయణ పాల్గొని పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు పందిరి రాజశేఖర్, పోలంపల్లి వెంకటరామయ్య, చింతల శ్రీనివాస్, పర్వతనేని సందీప్, కొండా రాంబాబు, గ్రామసర్పంచ్ లొడంగి సంజీవ, వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలిగా వెంకటమ్మ

హుజూర్‌నగర్ : పట్టణ పరిధిలోని మాధవరాయినిగూడెం గ్రామానికి చెందిన గడ్డం వెంకటమ్మ ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి గురువారం ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఆమె వెంట సంఘం నాయకురాల్లు చంద్రకళ, త్రివేణి, అనూష ఉన్నారు.

సీఐటీయూ బలోపేతానికి కృషిచేయాలి

మఠంపల్లి : సీఐటీయూ బలోపేతానికి కార్మికులు కృషిచేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. గురువారం మండలం కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సీఐటీయూ అనుబంధ సంఘం పూలదుకాణాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కందుకూరు వెంకటేశం, కోలపూడి నాగరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ సయ్యద్‌రసూల్‌మియా, ప్రభుదాస్, నాగ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మైహోంకు జలశక్తి సభ్యుల అభినందన


జలశక్తి టీం సభ్యులతో మైహోం ప్రతినిధులు

మేళ్లచెరువు : మైహోం సిమెంట్ పరిశ్రమ వారు సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాలను కేంద్ర జలశక్తి టీం సభ్యులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పల్లె ప్రకృతివనం, హరితహారం వంటి కార్యక్రమాలకు పరిశ్రమ వారు అందించిన కృషి అభివృద్ధికి అద్దం పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో కేంద్ర జలశక్తి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.హేమఆదిత్య, సెంట్రల్ వాటర్ డిపార్ట్‌మెంట్ సైంటిస్ట్ యాదయ్య, మైహోం ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జీఎం నాగేశ్వరరావు, అడ్వయిజర్ జగన్నాథరావు, ఏజీఎం శ్రీనివాస్, రత్నం ఉన్నారు.

సేవాలాల్ జయంతిలో పాల్గొనాలని ఆహ్వానం


ఆర్డీఓ కార్యాలయ అధికారి నాగేశ్వరరావుకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో ఈనెల 21న టీఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి రావాలని గురువారం ఆర్డీఓ వెంకారెడ్డికి ఆ సంఘం జిల్లా కమిటీ నాయకులు ఆహ్వాన పత్రికను కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు నాగునాయక్, మాలోతు రవీందర్, భూక్య రమేష్, భూక్యా అనిల్, బాలి, మంగ్యా, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సహస్రనామ పుష్పార్చన


పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు, అర్చకులు


హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం సహస్రనామ పుష్పార్చన కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకం, బాలభోగ నివేదన, మంగళశాసనం, అనంతరం బొడ్డు బండమీద శేష వాహనంపై శ్రీ శాల్మలీకంద, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మించాలని ధర్నా


ధర్నా చేస్తున్న శాంతినగర్ గ్రామస్తులు

అనంతగిరి : మండల పరిధిలోని శాంతినగర్ జెడ్పీ పాఠశాల వద్ద జాతీయ రహదారిపై అండర్‌పాస్ నిర్మించాలని గురువారం గ్రామస్తులు ధర్నాకు దిగారు. అనంతరం జాతీయ రహదారి నిర్మాణ పనుల పరిశీలనకు వచ్చిన ఎన్‌హెచ్ఏఐ రీజినల్ అధికారి వాహనాన్ని గ్రామస్తులు అడ్డగించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని అధికారికి వినతిపత్రం ఇచ్చేందుకు రోడ్డుపైకి గ్రామస్తులు వచ్చారని, వారు వాహనాలు ఆపకుండా వెళ్తుడడంతో అడ్డుకున్నారని తెలిపారు. ధర్నాలో లాలు, ఖాసిం, నీలం వెంకటరమణ, కీసర యల్లారెడ్డి, లాలు, బాలసైదులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తికి సన్మానం


కృష్ణమూర్తిని సన్మానిస్తున్న రచయితలు

కోదాడఅర్బన్ : పట్టణానికి చెందిన పుప్పాల కృష్ణమూర్తి రచించిన 'వెన్నెల వాకిలి'గ్రంథానికి బాల సాహిత్యం పురస్కారం లభించింది. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ ఎన్టీఆర్ కళామందిర్‌లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కృష్ణమూర్తికి పురస్కారంతో పాటు రూ.20,116 నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను గురువారం పట్టణంలోని శ్రీ గుంటి రఘునాథస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య, కోదాడ రచయిత సంఘం కోశాధికారి ఎస్ఎస్‌రావు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రాంత వాసికి సాహిత్య పురస్కారం రావడం గౌరవనీయమైనదని కొనియాడారు.